అంతశ్శుచే
ఆరోగ్యానికి
ప్రథమ సూత్రం

ANDREWS
LIVER SALT
ఆండ్రూస్ లివర్ సాల్ట్
ఆరోగ్యకర పానీయం - బలవర్ధక ఔషధం

అతంకనిగ్రహ మాత్రలు

సుప్రసిద్ధమైన ఇండియన్ టానిక్. బలము, దార్ఢ్యము, ధాతుపుష్టికి యీ మాత్రలు దివ్యమైనవి. 32 మాత్రల డబ్బీ ఖరీదు రు. 1—4—0.

అతంకని గ్రహ ఫార్మసి,
26, బ్రాడ్వే, మద్రాసు.

దొరకు చోట్లు:
1. శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పాండ్రుపోడ్. బెజవాడ.
2. ఆనంద్ ఫార్మసి, మచిలీపట్నం
3. ఎం. వెంకటనారాయణ, వాచ్‌మేకర్, కాకినాడ.

ఆరోగ్యానికీ, అందానికీ, లావణ్యానికీ
హిమాలయన్ ప్రాడక్టులు
సర్వేసర్వత్రా అచ్చుకోబడ్డవి



హిమాలయన్. వజ్రపొడి, స్నో, బ్రిలియంటైన్, తలనూనెలు అత్తరులు వగైరా. వగైరా.

ఆంధ్రజిల్లాలకు ఏజంట్లు:
లక్ష్మీ ప్రకాశ్ జనరల్ ఏజన్సీలు,
భీమవరం

కాత్యకాలు! గ్రాత్తపోకండి!!
నకరను బంగారు - కావలసినప్పుడు. పొట్టు నేనుకోవచ్చును.
ఉంగరములు
ఇది బంగారు గట్టుచేసినవి కాదు. లోపల రోకాలు పడ్డిమీద బంగారు రేకు తొడుగబడి యుంది. కొద్ది ఖర్చుతో ఎక్కువ గౌరవము.
ఉంగరము 1-8 కూ. 10 0-0.
వి. పి. చార్జి కూ. 0-10-0.
టి.సి. నాగలింగప్ప&కో
280, వాల్‌టాక్సురోడ్.
పి. టి, మద్రాసు.
ఏజంట్లు: శ్రీ కె. ఎస్. తిమ్మప్పశెట్టిగారు, గోపువారి బిల్డింగ్సు, బెజవాడ

కాలిమీద
పుండ్లచే
బాధపడకుండు

జాంబక్ బాధను
పోగొట్టి గారడీలాగున
మాన్పును.

జాంబక్ బాధను మాన్పునదా, గ్రహణులను

రక్తము కారుట యెటు పోగొట్టినదా యని మీ రాశ్చర్యపోవుదురు. మీరు చేయవలసినదల్లా, జాంబక్ బాగుగా రాచి పైన కట్టుకట్టవలెను. జాంబక్‌లోని శక్తిపరిచిన మూలికల మూలాలు త్వరగా చర్మములోనికి యింకును. ఈ విధముగా బాధ, మంట త్వరగా తగ్గింపబడును.
ఏజంట్లు: — దాదా & కో., పి. టి. మద్రాసు.

ZAM-BUK
ఇందులో జంతువుల క్రొవ్వుకలియ లేదు.

సి. బీ. ఎనీమియా క్యూర్
(రిజిస్టర్డు)
స్త్రీపురుషుల కపయుక్తమగు బలవర్ధకమైన రాజు:- ఇది పాండువు, ఉబ్బు, అజీర్ణము, నుంజెడక, లివర్-స్ప్లీనువలన కలుగు నిస్సత్తువ, పార్శ్వపుశూల మొదలగు మహా ఉపద్రవగుణములను అమోఘముగా కుదుర్చును.
ఇది స్త్రీలపాలిటి కల్పతరువు. 40 రోజుల ఔషధము. రు. 2-8-0
ధన్వంతరీ ఔషధాలయం, కాకినాడ

సైబాల్ CIBOL
(Registered)
కురుపులు దద్దుర్లు గజ్జి మొటిమలు వగయిరాలకు శ్రేష్ఠమైన మందు. డబ్బీఖరీదు 6 అణాలు జాబులు యింగ్లీషులో వ్రాయుడు. తగురీతి చేయువారు.
The South Indian Mfg. Co,
MADURA.
మద్రాసునిటి, ఆంధ్రకు యేజంట్లు. రాజన్ డ్రగ్ స్టోర్సు, 155 నైనియప్పనాయకీవీధి, మద్రాసు.

సిఫిలిస్ గనేరియా
లక్షణములు, మందులు గల పుస్తకము కలహాలకు రిజిస్టరయిన కార్డు పంపుడు. పేలరోగులకు సవాయి సంజీవిమాత్రలకు ఖర్చుతోసహా రు.5/9. గనేరియా సంజీవిమాత్రలకు రు 4/9/- M. O. పంపుడు. అమోఘము. యిచ్చావత్కము. ఆలసించినఅపాయం.
సంజీవిఫార్మసీ H.O. బెజవాడ, గవర్నరుపేట.

స్త్రీల ఆరోగ్యము, ఆనందమునకు
మెహతా కంపెనీవారి
సుందరి ఎలిగ్జిర్
SUNDARI ELIXIR
ఋతుదోషములకు దివ్యౌషధము. శ్రేష్ఠమైన ఆయుర్వేద, అలోపతిమందు దినమునకో తయారుచేయబడినది. సుప్రసిద్ధ వైద్యులే వాడబడుచున్నది.
ఖచ్చితమైన అందరికీ దొరుకును
K. S. Mehta & Co, Madras.
హైదరాబాదు ఏజంట్లు
సెంట్రలు మెడికల్ స్టోర్స్, సికిందరాబాదు.

దోమతెరలు
మంచి కుట్టు, ఎక్కువ కాలము మన్నును. గట్టి తెల్లని దోమతెరలు.

పొడవు	వెడల్పు	ఎత్తు	మామూలు రకం రు.	పేలు రకం డు.	స్పెషల్ రు.
6½ అ॥	3½ అ॥	3½ అ॥	6	7	8
6½ అ॥	4 అ॥	4 అ॥	7	8	9
6½ అ॥	4½ అ॥	4½ అ॥	8	9	10
7½ అ॥	5 అ॥	5 అ॥	9	10	11
8 అ॥	6½ అ॥	6½ అ॥	10	11	12

ప్యాకింగు. పోస్టేజి రు 1-4-0 ఏ 3 ఆర్డరులైనను పోస్టేజి ఉచితం. జాబులు ఆంగ్లమున వ్రాయుడు.
BRITANNIA STORE (C P 6),
103, Hari Ghosh Street. Calcutta.

7,500 కేసులు నయమైనవి
టాన్‌సినాల్
TONSINOL



గొంతు కండలకు (టాన్‌సిల్సు)
కత్తి కోతలే నివారణ
40 దినములకు రు. 9, 20 దినములకు రు. 5
వీ. పీ. చార్జీలు వేరు.
టాన్‌సినాల్ అన్నిమందులషాపుల్లో దొరకును.
టాన్‌సినాల్ లేబరేటరి,
53, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు.

కథ

పెద్ద ఉద్యోగం

శ్రీమతి కొమ్మూరి పద్మావతీదేవి

మంగమ్మకి ఇరవై రెండేళ్లు. అనాకారి కాదు అందమయిందీ కాదు. కొంతప్పుడు దగ్గరగా చూడడానికి భయం వేస్తుంది. ఎవ్వరితోనూ మాట్లాడనట్లుగా కనపడుతుంది. మాట్లాడిందా ఆగదు. ఆడవాళ్లంటే అమితమైనకోపం. చదువుకున్నవాళ్లంటే మరీకోపం. కోపానికి కారణాలుండవు. కోపంవచ్చిందా ఆగదు. వంటసామగ్రి అంతా టపీ, టపీ, విరిపారేస్తుంది. పెట్టెలమీతలు దఫీ, దఫీ, ఈడ్చి వేస్తుంది. మంగమ్మకి అసలు మాట్లాడడం తెలియదు. మాట్లాడిందా పుల్లవిరిచినట్లే పోరపాటునసైనా నిజంచెప్పడం అలవాటు లేదు. ఇన్ని సుగుణాలుగల మంగమ్మ రామానికి భార్యఅయి ఊరుకుంది.

రామం ఇంటరు దాకా చదివాడు. ఎక్కడా ఉద్యోగందొరక్క తిరిగీ తిరిగీ మార్వాడీదగ్గిర నమస్తాగా చేరాడు. మంగమ్మకంటె ఆరేళ్లే పెద్దవాడు. అందమయినవాడు. ఆచర్నాలు కలవాడు. హృదయం ఉన్నవాడు. చేసేది నుమస్తాగిరీ అయినా, పేరు పడ్డ పెద్దవాళ్లతో పరిచయం. రామం అంటే అందరికీ అమిత గౌరవం. అక్కగారి పోరుతో పట్నం కాపరం పెట్టాడు. ఏ విషయంలోనూ భార్యాభర్తలకి ఏకీభావం లేదు. నాలుగు కాపరాలున్న ఓ పెద్ద ఇంట్లో ఓ పక్కగా మూడు గదులు పుచ్చుకున్నాడు.

తెల్లారగట్ట లేచి భర్త కేంకావాలో కనిపెడుతూ కూడా కూడా తిరుగుతూనే ఉంటుంది మంగమ్మ. భర్తకోసరం పాటుపడే పతివ్రతలా కనిపిస్తుంది అందరికీ. కాని ఏపని చేస్తే రామానికి ఒళ్లు మండుతుందో అవే చేసి అతనికి గంగవెర్రు లెత్తిస్తుంది. ఇల్లంటే రామానికి భయం. తప్పని సరిగా తిరిగీ తిరిగీ ఇల్లుచేరుకొంటాడు. ఆ వచ్చిన కాస్సేపటిలోనే అతన్ని బాధ పెట్టకమానదు. రామం అలా వెళ్లగానే అమ్మలక్కలతో, రామం చెడ్డవాడనీ, ఇంటి పట్టునఉండడనీ, ఉన్నంతసేపూ తన్ని అసహ్యించు కుంటాడనీ, ఇంకా, అలా అలా విసేవాళ్లుంటే చెబుతూనే ఉంటుంది. అవతలవాళ్లు ప్రశ్నలే వేయకలిగితే మంగమ్మకి మరీ సంతోషం. కల్పనలుచేసి కథలు కథలుగా వర్ణించి జరిగినవీ జరగనవీ ఒకటేమిటి ఆనిమిషాన ఏంతోస్తే అది మాట్లాడుతుంది. మంగమ్మ మాటల్నీ విన్నవాళ్లకి రామం అంటే అసహ్యం కలుగుతుంది. రామం అంటే గౌరవంగా చూసేవాళ్లంతా మంగమ్మకి అయిష్టులు. భార్యమాటల ధోరణి తెలుసును గనుక ఎవరింటికీ, ఎక్కడికీ వెళ్లకూడదనిమాత్రం రామం కట్టుబిట్టం చేశాడు. అతనలా వెళ్లగానే ఆమె ఇలా వెళ్తుందని పాపం అతనికేం తెలుసు?

"మాదూ", మీవాళ్లింటికి పడతావా?"

"ఏం, ఎందుకు వెళ్లాలి?"

మా ఆఫీసు మారుస్తారుట. దగ్గిరగా ఇల్లు చూసి...

"నేనేం వెళ్లను. మిమ్మల్ని విడిచి నేను ఎక్కడికీ వెళ్లను. ఇప్పుడే కుదర్చండి" (అన్నది ఏడుస్తూ మంగమ్మ).

"ఏడుస్తా నెందుకూ మాట్లాడితే. ఇల్లు కుదరడం ఎంత కష్టం తెలుసా."

"ఆ అంతా తెలుసు అంటూ స్వరం హెచ్చించింది."

"ఇంక ఆననులే ఊరుకో. ఎవరన్నా వినిపోతారు" అంటూ బయటికి పోయాడు రామం.

పక్కనే ఉన్న కామమ్మకి భార్యాభర్తల తగాదాలంటే అమిత సరదా. భర్తని పొగొట్టుకుని పదేళ్లపైన అయింది. ఈడుజోడైన దంపతులని చూస్తే కామమ్మ కళ్లు మండుతాయి.

"ఏం మంగమ్మా! అలా ఉన్నావేం?"

"ఏమని చెప్పుకోను, మా ఆయన నన్ను వెళ్లిపొమ్మన్నారు" అన్నది కంట తడి పెడుతూ.

"అదేమిటే 'యుక్తి చోద్యం!' అన్నది గట్టిగా. దాంతో, నలుగురూ చేరారు. మంగమ్మ కళ్లు వాచేట్లు ఏడ్చింది. అందరూ రామాన్ని తిట్టారు. మంగమ్మని చూసి జాలిపడ్డారు."

ఆ సాయంత్రం ఇంటికి వస్తున్న రామానికి ప్రాణస్నేహితుడైన భాస్కరు ఎదురయినాడు.

"రామం! నువ్విలా చేస్తావనుకోలేదు"

"ఏంచేశాను" అన్నాడు రామం వెళ్లబోతూ.

"ఇంతకన్నా ఏం చెయ్యాలి?"

"అట్టే చెప్పకు నన్ను కాయిదూ. అసలే నాకు మతిపోయింది"

"ఎందుకూ! నీ భార్యని వెళ్లిపొమ్మన్నావుట?"

"ఎవరన్నారు?"

"నానాలోలచేసి పైగా ఎవరన్నా కేమిటి?"

"వర్ణనకున్నది సూత్రం కాదు. అంతా తీరిగ్గా చెప్తానానీ"

లోలనుచ్చపోన్న మంగమ్మ రామం రాగానే అతి భక్తిగా లేచి విసయంగా "కాఫీ చేయనా" అన్నది.

"ఏం వాసకున్నావు అందరితో" అన్నాడు రామం కోటుతీస్తూ కోపంగా.

"నేనా? ఇల్లు కదల్లేదే"

"ఇలాటిపేనాపర పనలే వద్దని ఎన్నోసార్లు చెప్పాను. బుద్ధిఉంటే గదా"

"ఇంటికి రాగానే, ఎప్పుడూ తిట్టడమేనా కదా" అంటూ రాగంతీసింది మంగమ్మ ఏడుస్తూ."

"ఏడుపు, వెధవ ఏడుపు" అంటూ రామం చక్కాపోతూనుంటే.

రామం అటు వెళ్లగానే భార్యని ఎక్కిరించింది. కామమ్మ ఒక్కపరుగున చక్కాపచ్చింది ఓదార్చడానికి. "అయిన దానికీ కాని దానికీ ఆగమేనా" అంటూ దీర్ఘాలు తీస్తూను. ఇరుగూ పొరుగూ చేరాడు. ఈ తప్పులు తనకి అలవాటేననీ, ఎప్పుడూ ఇంతేననీ లాగాలాపంతో, ఎగఊర్పులతో మంగమ్మ జాలిగా చెప్పుకుంది. రామాన్ని నలుగురూ నాలుగూ అంటూ వెళ్లిపోయారు.

రామం ఇల్లు చేరుకున్నాడు. తిరిగీ, తిరిగీ. అవసరమైతే తప్ప మాట్లాడడం మానేశాడు. మంగమ్మ ఇరుగువాళ్లతో ఆలోచించింది. కారణం కామమ్మ చెప్పింది. అంతా అవునన్నారు. అవతల ఎవరో ఉంటే ఇతన్ని ఇలా ఆడిస్తున్నారని.

రామం ఇంటికి అన్నానికి కూడా రావడము మానేశాడు. మంగమ్మకి కావలసినన్ని సంగతులు, వంట చెయ్యడం లేదనీ, పొయ్యి అంటించడం లేదనీ, అన్నమే దిగదనీ, అందరితో చెప్పుకుంది. లోలోపల మాత్రం దొంగతనంగా భక్తిచేస్తూనే ఉంది. ఎందుకలా చేస్తాందీ తెలియదు. ఎవ్వరూ రారనుకొని ఓ సాయంత్రం బొణిలిపాయి మీదపెట్టి ఆదరా బాదరా పూరీలు వేయిస్తోంది. ఆ సమయానికి సరిగ్గా కామమ్మ చక్కావచ్చి తలుపు కొట్టింది. పొయ్యిఆర్పేసి పూరీలు దాచిపెట్టి ఒక్కక్షణంలో ఏం తెలియనట్లుగా నీరసం అభినయిస్తూ తలుపుతీసింది మంగమ్మ.

"ఏమిటిమంగమ్మా కాస్త ఎంగిలిపడక పోతే ఎలాగ చెప్పూ?"

"దిగదు. ఏదీబాగ చెప్పలేదు. బావన్నా రాదుకదండీ పిన్నిగారూ."

"బాగుంది. ఇలాగయితే ఇక్కడ నీ కెవరున్నారు, లే. కాస్తముజ్జగఅన్నంతిను" అంటూ కామమ్మ ఓదారుస్తూ ఉండగా భాస్కర్ భార్య ప్రమీలవచ్చింది. రామానికి అప్తులైన ఈ దంపతుల్ని మాత్రమంగమ్మకి మంట. చూసీ చూడనట్లుగా ఊరుకుంది. నవ్వుతూ ప్రమీల దగ్గిరగా వచ్చి "రేపు పాపపుట్టినరోజు మీరిద్దరూ భోజనానికి తప్పకరావాలి"

"నేనా మీఇంటికా! ఇల్లుకదలనద్దని మావారి ఆజ్ఞ, మావారికే చెప్పండి,

"అలాగే: అంది తెల్లబోతూ ప్రమీల. కామమ్మ మాటివిరిచింది. మంగమ్మ ముఖం తిప్పుకుంది. అంతా అర్థంచేసుకుని ప్రమీల ఇంటికి దారి తీసింది.

భాస్కర్ బుద్ధిమంతం చెయ్యగా, చెయ్యగా భయంతో రామం భార్యతో సహా భోజనానికి వెళ్లాడు. భోజనం ముగించి వరండాలో పచారు చేస్తున్నాడు రామం, భాస్కర్, భార్య అతిథులని ఆహ్వానించడంలో ఉన్నారు. ఇంతలో లోపల ఎవరో "ఈ చీర చాలా బాగుంది. ఇక్కడే కొన్నారా" అని అడిగారు మంగమ్మని.

"ఇదా! ఇక్కడ వాబుక్కి చీర కొనడంకూడా నాదా? మా ఆయన బాగుండే రోజుల్లో కొన్నారు" అన్నది మంగమ్మ గట్టిగా అడిగి నానికి అర్థంకాక తెల్లపోయింది. ప్రమీల గ్రహించి మాటలు మార్చింది. అంతా వింటున్న రామానికి తల వేడెక్కింది. పరుగునవెళ్లి బండితెచ్చి భార్యని విసిరాడు. స్నేహితుడు ఎంతో చెప్పినా వినకుండా ఇంటికి బలవంతాన వచ్చేశాడు.

"నా మొహానికి ముచ్చటకూడదా" అన్నది మంగమ్మ కట్టుచీర మెడ నొక్కుతూ.

"మన మొహాలకి అవి వాటా ఏంతెలియని మందమతివి. అందుకే ఎక్కడికీ వద్దంటాను."

"ఏం? ఏమన్నాను? ఎందు కింత కోపం."

"ఏమన్నావో నీకు ఒకసారి జ్ఞప్తికి రాదా."

వారం దాటింది. రామంజాడ లేదు. ఆఫీసుకి ఉత్తరం వ్రాసింది మంగమ్మ వంటనే కట్టుని. ఆఫీసుకి బండిపోగి, ఇంట్లో అడుగుపెట్టగానే మంగమ్మ బావురుమని ఏడ్చింది.

"ఎందుకే ఏడుస్తావు? నమ్మకికి పెద్ద ఉద్యోగం అయింది. అన్నది గంభీరంగా ఆడపిడ్డ.

"అవునా? ఎక్కడ" అన్నది కళ్లు తుడుచుకుంటూ సంతోషంతో మంగమ్మ.

"మరదేశంలోకాదు. పద, పోదాం నువ్వు ఇంటికి పోగాలు" అన్నది చలి కిబుకి.

"ఎప్పుడు వెళ్లాలి?"

"ఎలావస్తాడు నీ దగ్గిర? వాకు పెద్ద ఉద్యోగం."

ప్రజల చరిత్ర

శివ సేజీ లరువాయి

పంగ్లాండులో రాజులు ఒక పక్క నుంచి పెళ్లాడుతూ యింకో పక్కనుంచి భార్యలను వదిలిపెట్టేవారన్నారు — స్కాట్లండులో, రష్యాలో రాణులు రంకుతనంతో ప్రాణాలని రాజ్యాలని పోగొట్టుకున్నారన్నారు బాగానే వున్నా యీ విషయాలు. అయితే మనకెందుకు?

పూర్వుల అనుభూతి

మనపూర్వీకులు, సామాన్యప్రజలవిధంగా జీవించేవారు? వారి సనిపాటలు ఏమిటి? వారి భూములని ఎవరు సాగుచేశేవారు? వారి పొలాలని ఎవరు దున్నేవారు? వారి రేవిధమయిన వస్తువులని ధరించేవారు? వారి వస్త్రాలని ఎవరునేసి యిచ్చేవారు? వారికి కావలసిన సామగ్రిని వారేవిధంగా కొనుక్కొనేవారు? ఎక్కడకొనుక్కొనేవారు? ఏమిచ్చికొనుక్కునేవారు? వారి పంటలు ఏవిధంగా అమ్ముకొనేవారు? వారి వర్తక వ్యాపారులు ఏవిధంగా వుండేవి.? ఆనాటి సాంఘిక వ్యవస్థ కథిసకులు ఎవరు? అగ్రేసులు ఎవరు? ఆనాడూ, నేటిలాగే స్త్రీప్రమేయ వర్గభేదాలు పాటించేవారా? లేకపోతే యించుమించు సమాన ప్రతిపత్తి కలిగిన సాహచర్యంతోటి వారు జీవించకలిగేవారా? అనే విషయాలని ఆర్థిక చరిత్ర పరిశీలిస్తుంది. మనం ఆర్థికచరిత్రముందు నిలబడి మన పూర్వీకుల అనుభూతిలుంచిమనం ఏమిగుణపాఠాలు నేర్చుకోగలం? వారితెలివి తక్కువలనుంచి మనం మేలుకొని ఏ విధంగా అభివృద్ధి పొందగలం అనే ప్రశ్నలు వేసికొని తెర్కించుకోవడానికిసావకాశాలున్నాయి. ఇటువంటి ఆర్థిక చరిత్రలో, ప్రజాసాహిత్యంతో మనం సంబంధం కలిగించుకోకోనక పోవడం, Laski అన్నట్లు, అది ఒక 'Intellectul treason Betrayal of Culture' అని అనవలసి వస్తుంది.

మనకెందుకిది?

ఈ ఆర్థికచరిత్ర కేవలంప్రజాజీవితాన్ని ప్రతిబింబింపజేసినా, కేవలం వారి కష్టసుఖాలనో, వారి నిత్యజీవిత సమస్యలనో సంప్రతించే యీభాగం ఏమంత రసవత్తరంగా వుంటుంది, చరిత్ర అంటే రాజులని గురించి, వారి వైభవాలని గురించి, నాటి ఐశ్వర్యాన్ని గురించి, చెబుతుంటే వింటాం, మతచరిత్ర చూశామో అంటే అనేకమంది భక్తులు దైవసాన్నిధ్యంకోసం బతికి ప్రాణాలు వదిలిపెట్టిన ఘట్టాలు వింటాం, అవన్నీ ఎంతో బావుంటాయి, అంతేగాని ఎందుకొచ్చిన యీప్రజాజీవిత సమస్యల సంగతి మనకీనాడు అనేవారు కొంతమంది లేకపోలేదు. అయితే వారికి మనదొకటే సమాధానం. రాజులని గురించి వ్రాయబడిన చరిత్ర నాటిప్రజల దుర్భుద్ధి వారిలో వుండే అవగుణాలు, స్వార్థం, ద్వేషం, యుద్ధం నాశనం, వీటినిగురించే వినిపించి చెప్పడానికా, మతచరిత్ర అంటారా మానసిక పరివర్తనం కుంటుపడిపోయి, మూఢమత విశ్వాసాలకోసం, మానవత్వాన్ని చంపుకొని, పరస్పర ద్రాణవిషూతాలతో లోకం పలవించిన ప్రపంచఘోష. ఆర్థిక చరిత్ర అంటే కేవలం వాస్తవిక జగత్తులోని ఆర్థిక విషయ సమాలోచనలనేకాకుండా, దాని వల్ల మారే ప్రజల హృదయ పరివర్తనాన్ని గురించి, చక్కగా చిత్రించి, చూపించకలిగే రసాత్మకమయిన సాహితీ చర్చ. ఆర్థికచింతనం, మతవిశ్వాసాలకంటె, రాజకీయాదేశాలకంటె, ఎన్నోరెట్లు ఆనందకరమయిన విషయం. ఆర్థికచింతనం, రాజకీయ రంగంలో ఆధిపత్యం వహించిన రోజులివి. రాజకీయ సమాలోచనలు ఆర్థికావసరాలని ఆధారం చేసికొని, మారుతూ వున్న కాలం యిది. ఇది వైజ్ఞానిక ప్రపంచకం. పారిశ్రామిక యుగం. ఈ నవీన నాగరికత నర్థంచేసికోవాలంటే యీ సాంఘికవ్యవస్థ కాధారమయిన ఆర్థిక పరిస్థితుల నర్థంచేసికోవాలి. అందుచేతనే సరియయిన ఆర్థికవిషయ చింతనం అలవడితేనేగాని, ప్రస్తుత ప్రపంచవిధానం అర్థంకాదు.

ఈ ఆర్థిక చింతనలని, ప్రజాజీవిత పరంగా ప్రచరింపజేసి, సాంఘిక జీవిత విధానాన్ని దాని పరిణామాని పరీక్ష చేయడం అన్నది మొదట జర్మనీదేశంలో ప్రారంభిమయింది. ప్రసిద్ధ తత్వకుడయిన హెగెల్ 'డైలెక్టి మెటీరియలిజం' యీ వాదానికి పునాది. తరువాత కారల్‌మార్క్స్ ఈవాదాన్నాధారంచేసికొనే లక్ష రచనలని సాగించాడు. పరస్పర వర్గ విభేదాలు సాంఘిక వ్యవస్థలో అనేక అంతరాయాలు కల్పించి, ప్రభుత్వాలు, పరిపాలితులు, ఫ్యూలు జమీందారులు, వైశులు, ప్రభుత్వ వర్గాలూ, ప్రజాసామాన్యం పరస్పరం వైమనస్యాలతో జరుపుకొన్న ఘోషలో నూతన సంఘవ్యవస్థ కవకాశం ఏర్పడుతోందని వాదిస్తాడు. మార్క్స్ అయితే యీ వాదాన్ని ఆమోదించని వారనేకులు వున్నారు. జీవితంలో, ఆర్థిక సమస్యతే కాకుండా, వైజ్ఞానిక, నైతిక సమాలోచనలకి ఆవశ్యకత వుంది. వీటి నన్నిటిని గురించి విపులంగా ఆలోచింపకలిగే సాహితీ చర్చయే సరియయిన చరిత్ర కథనం అని వారూ హిస్తారు. ఆర్థిక చరిత్రకారులీ సమస్యల కవపరం లేదనడంలేదు; ఆర్థికచరిత్ర ఒకటే చారిత్రక స్వరూపం అవడంలేదు. ఇతర చారిత్రక సంఘటనలకు తావు లేదనడంలేదు. ఆర్థికచరిత్ర యీతక్కిన సంఘటన లన్నిటికంటె తాను ప్రజాజీవితానికి అతిసన్నిహితంగా పోగలిగి, వారిజీవితాలని నిష్పాక్షికమయిన బుద్ధితో పరిశీలించి, వారి సమస్యల నవగాహనం చేసికొని, సమాధానాలు వెతుక్కోడానికి సాయం చేస్తానంటుంది. (సశేషం)

లకోటా ప్రశ్నలు
5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి నీర్లుపేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీళ్లకవరుసహా పంపుటకు రు 2/- సంవత్సరఫలితం సెలవారీ రు 3/-.
పండిత సేమాని సోమేశం శర్మ, కాకినాడ.

SHAVERSET
Unique Shaving Brush
SOLE DISTRIBUTORS:
YOUNG STORES
149-2, BOW BAZAR STREET
CALCUTTA

అంబర్ నగలలో అద్భుతమయిన ఫాషన్లు

అంబరునగలు శాస్త్రోక్తంగా తయారుచేయబడినవి. నవీనపద్ధతులతో సవరనుబంగారమును ఎలెక్ట్రోప్లేటు చేయబడినవి. మనోహరమయిన పనితనంతో అనేక నమూనాలలో దొరకును. నాణ్యం చెడిపోదనే గ్యారంటీక్రింద అమ్మబడుచున్నది. రంగుగాని, మెరుపుగాని, మచ్చలేని తళుకుగాని పోదు. ఆసిడ్ తగిలినను చెడిపోకుండను, వాతావరణ పరిస్థితులవలన మసగపడకుండను తయారుచేయబడినవి. అంబర్‌నగలు అసలు బంగారపు మురిపెమును అందుకనే ఖర్చుకన్న అతి తక్కువ ఖర్చులో సమకూర్చును.



ధరల జాబితా

గొలుసులు
A1 రు 15 లు.
A2 రు 13-8 లు.
A3 మెడ గొలుసు, బావిలీతో రు. 7-12.

చెవులోలకులు జత
A4 రు 5 12 లు.
A5 రు 6-12 లు.
A6 రు 5-4 లు.
A7 రు 5-4లు.

చేతిగడియారం గొలుసులు
A8 రు 8-4 లు.

పెడల్పయిన చేతిగాజులు
A9 జత రు 11-8 లు.

ఉంగరములు
A10. రాయి పొదుగబడినది రు 5-8 లు.
A11 ఏడురాళ్లు పొదుగబడినది రు 9-8 లు.
A12 రు 4-8 లు.

చెవులోలకులు జత: A13 రు. 5/4; A14 రు. 6-4; ఫాన్సీగాజులు జత: A15 రు. 3-12; చీలిపిన్ను A16 రు. 5-4; మూడురాళ్లు పొదుగబడిన ఉంగరం A17 రు. 7-8; లోలకులు 7 రాళ్లు పొదుగబడినవి జత: A18 రు. 12-4; షర్టుసుండీలు, నాలుగుగల సెట్టు A19 రు. 5/4; కఫ్‌లింకులు జత: A20 రు. 5/4; వడ్డాణము పొదుగు, పట్టి చేసేందుకు వీలైనది A21 రు. 15.

ఉచితము అతి నవీనపు ఫాషన్లలో వందలకొద్ది తరహాలలోవున్న మా నగలు చూపించు బహుమతిస్తువులను, స్త్రీల పర్సులను, సిగరెట్ కేసులు వగైరాలను బొమ్మల క్యాటలాగు ఉచితము.

ఏజంట్లు కావలెను—బి. ఎ. అంబర్ అండ్ సన్సు, డిపార్టుమెంటు (A.P.) 157, సిర్గాంరోడ్డు, బొంబాయి-4.

BY APPOINTMENT TO THE LATE KING GEORGE V.

మిక్కిలి చక్కని సామగ్రితో హిందూ దేశీయుల కొరకు ఇండియాలోనే తయారైనది. 42 సం॥ల అనుభవములో అతి నిపుణముగా చేయబడిన

షాలిమార్ సరుకు

Shalimar పెయింటు కలరు వార్నీషు కంపెని లిమిటెడు
పోస్టు బాక్సు 136, మదరాసు

7 & 14 పౌనులు డబ్బాలులోను
28 & 56 పౌనులు డ్రమ్ములలోను
దొరకును

ఏజంట్సు: మెసర్స్. శ్రీపాద నరసింహస్ బ్రదర్స్, కాకినాడ, ఒడిపాడు, విశాఖపట్నము, అండ్ పాలకోల్.